



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 8, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


## కల్తీకల్లు ఘటనలో ఐదుగురు మృతి

- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 23 మంది
- పోలీసుల అదుపులో ఐదుగురు
- కల్లు కాంపౌండ్లు సీజ్.. ల్యాబ్స్‌కు శాంపిల్స్
  బాధితులకు మంత్రి జూపల్లి పరామర్శ
- రూ.కోటి పరిహారమివ్వాలి : ఎంపీ ఈటల రాజేందర్



అక్షర విజేత, హైదరాబాద్:

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి ఏరియాలో జరిగిన కల్తీ కల్లు ఘటన కలకలం రేపుతోంది. కల్లు కాంపౌండ్‌లో కల్తీ కల్లు తాగి ఈ మూడు రోజుల్లో ఐదుగురు మృతి చెందారు.. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు సీతారామ్, చాకలి బొజ్జయ్య, నారాయణమ్మ, స్వరూప, మరో వ్యక్తిగా గుర్తించారు. 23 మందికి పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వీరిలో 15 మంది మంగళవారం రాగా.. బుధవారం గాంధీ ఆస్పత్రి నుంచి ఇద్దరు, కూకట్‌పల్లి నుంచి మరో ఆరుగురు నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మినహాయిస్తే మిగతా వారంతా కోలుకుంటున్నారు. హెమోడైనమిక్‌గా స్థిరంగా ఉన్నారు. నిమ్స్ ఆస్పత్రిలోని మల్టీ డిసిప్లీనరీ నిపుణుల బృందం రోగుల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్టు జనరల్ మెడిసిన్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీఎస్ సుబ్బలక్ష్మి తెలిపారు. ఇదిలా ఉంటే.. కల్తీ కల్లు ఘటనలో ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.



# ప్రజల హక్కులను తాకట్టు పెట్టం



### కృష్ణా జలాలపై ప్రజెంటేషన్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం

కృష్ణా, గోదావరి నదీ జలాలపై తెలంగాణ రాష్ట్రం తన హక్కులను ఏ పరిస్థితుల్లోనూ తాకట్టు పెట్టదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు (బుధవారం) మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులు, భవిష్యత్ అవసరాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి సీఎం హాజరై కీలక దిశానిర్దేశం ఇచ్చారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, నిపుణులు ప్రెజెంటేషన్ ఇవ్వగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అక్షర విజేత, హైదరాబాద్:

# ఎర్రవల్లి ఫాంహౌస్‌లో చర్చలకు సిద్ధం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై జరుగుతున్న చర్చ ఇప్పుడు "ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాక్ అసెంబ్లీ" నిర్వహణ సవాల్ వరకు వెళ్ళింది. బీఆర్ఎస్ నేతలు విసిరిన 'చర్చకు సిద్ధమా?' అనే సవాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చర్చకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, కానీ అది క్లబ్బుల్లో, పబ్బుల్లో కాదు చట్టసభల్లో

# పెరగని ప్రయివేటు ఉద్యోగుల వేతనాలు




- వచ్చే ఆదాయంలోనే ఈఎంఐలు, అప్పులు,వడ్డీలు కుటుంబమంతా కష్టపడినా అరకొర జీతాలే
- మానసికంగా,శారీరకంగా ఒత్తిళ్లు భారమవుతున్న మధ్యతరగతి బతుకులు
- భారత్‌లో మధ్యతరగతి ఉద్యోగుల

పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. పేరుకే ఉద్యోగాలున్నా.. వస్తున్న జీతాలు అతి తక్కువ. ఏండ్ల తరబడి పనిచేస్తున్నా వేతనాల్లో ఎలాంటి పెరుగుదల ఉండట్లేదు. కానీ ఏటా ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయి. ఇంటి అద్దెలు మొదలు ప్రతినెలా ఈఎంఐలు, స్కూల్, కాలేజీ ఫీజులు, రోజువారీ ఖర్చులు అన్నీ పెరిగేవే. వచ్చే జీతం చాలక అప్పు చేస్తే, దానికి చెల్లించే వడ్డీలు మరింత అదనం. జీవితాన్ని గాడిన పెట్టుకోవడం కోసం మధ్యతరగతి జీవి సర్కస్ ఫీట్లే చేయాల్సి వస్తోంది. పట్టు తప్పితే ప్రాణాల మీదకూ వస్తున్నది. ఏరోజుకారోజు ప్రయివేటు ఉద్యోగులు మానసిక, శారీరక ఆందోళనలతో తీవ్రమైన ఒత్తిళ్లకు గురవుతున్నారు.

# గుజరాత్‌లో కూలిన వంతెన

- 10మంది మృతి
- విచారణకు సీఎం ఆదేశం



దేశానికే గుజరాత్ మోడల్ అంటూ ప్రధాని మోడీ తన సొంత రాష్ట్రం గురించి పదే పదే గొప్పలు చెబుతుంటారు. కానీ అక్కడి బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి నిదర్శనం అక్కడ వరుసగా కూలుతున్న వంతెనలేననీ చెప్పొచ్చు. ఇటీవల గుజరాత్‌లో ఐరన్ వంతెన కూలిపోయిన ఘటన మరచిపోకముందే. ..తాజాగా వదోదరాలో మరో వంతెన అమాంతం కూలిపోయింది. మరోఘటనలో వందమంది విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌కు గురయ్యారు. హాస్టల్లో నాసిరకమైన ఆహారం పెడుతున్నారంటూ విద్యార్థులు పలుమార్లు ఆందోళనలు చేస్తున్నా..అక్కడి పాలకులు మాత్రం లైట్ తీసుకుంటున్నారు. మరోవైపు ప్రధాని మోడీ విదేశాలలో అత్యున్నత పురస్కారాలు అందుకుంటుంటే.. గుజరాత్‌లో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు.



# అడవుల్లో మళ్లీ పెద్దపులి గాండ్రింపులు

అక్షర విజేత,మంచిర్యాల

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో పెద్ద పులి మళ్లీ వచ్చింది. గత ఫిబ్రవరిలో 20 రోజుల పాటు కాసిపేట అడవుల్లో మకాం వేసి హల్‌చల్ చేసి వెళ్లిపోయింది. మళ్లీ ఇప్పుడు పులి గాండ్రింపులతో అడవిలో అలజడి మొదలైంది. కాసిపేట మండలంలోని వెంకటాపూర్, మల్కెపల్లి బీట్ పరిధిలో వెంకటపూర్ గ్రామానికి చెందిన రైతు బుద్దె రాజలింగుకు చెందిన లేగ దూడను పెద్దపులి దాడి చేసి హతమార్చినట్లు బెల్లంపల్లి రేంజర్ సీహెచ్ పూర్ణ చందర్ తెలిపారు. తన లేగ దూడ పులి దాడిలో చనిపోయిందని రైతు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని మల్కెపల్లి, వెంకటాపూర్ బిట్ల సరిహద్దుల్లో ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు.

# మానవాళికి ప్రాణ వాయువు చెట్లు

# పెరగని ప్రయివేటు ఉద్యోగుల వేతనాలు

**అక్షర విజేత,న్యూఢిల్లీ :**

దేశంలో మధ్యతరగతి ప్రయివేటు ఉద్యోగుల జీతాలు పెరగట్లేదు. ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయి. వస్తున్న జీతం చాలక ఆర్థికంగా నానా అవస్థలు పడుతున్నారు. ఆదాయ, వ్యయాల్ని సమన్వ యం చేసుకోలేక సతమతమవుతున్నారు. అదనపు ఆదాయాల కోసం ఇతర మార్గాల్ని అన్వేషించాల్సి వస్తుంది. కుటుంబంలో భార్యాభర్తలు కలిసి పనిచేస్తున్నా, మారుతున్న జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా జీవితాలు ఉండట్లేదు. కుటుం బంలోని ఇద్దరు పిల్లల్ని స్థోమతకు తగినట్టు పెంచలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇటీవల ఓ ఆంగ్ల పత్రిక కథనాన్ని ప్రచురించింది. అనేక ఆసక్తికర అంశాలను దానిలో పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ దాదాపు ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. నోయిడాలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగిని తన వేతనం గురించి మాట్లాడుతూ 'వస్తున్న జీతం చాలక, పెరిగిన ఖర్చులు భరించలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాను' అని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఢిల్లీలో ఓ పబ్లిక్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంటి కిరాయి పెంచొద్దంటూ తన ఇంటి ఆ యజమానిని ప్రాధేయపడ్డాననీ, తన జీతంలో ఇప్పటికే సగభాగం కిరాయికే వెళ్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచుతారన్న హామీ నేపథ్యంలో చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో కొలువులకు వచ్చిన ఓ టెకీ, మరో యువ ప్రొఫెషనల్ 'ఇక్కడికి ఎందుకొచ్చామా అని తలలు పట్టుకుంటున్నాం' అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. పూణే వంటి నగరాల్లో అద్దె ఇండ్ల యజమానుల్ని పోషించేందుకే ఉద్యోగాలు చేస్తున్నామేమో అని సందేహం కలుగుతుందని అక్కడి ఐటీ ఇంజినీర్ ఒకరు చెప్పుకొచ్చారు. పేరుకే వైట్ కాలర్ ఉద్యోగాలు. జీతాలు మాత్రం గొర్రెతోకే అంటూ పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పెరగని జీతాలతో మధ్యతరగతి కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం దిగజారిపోతున్నది.

### పెరిగిన పని గంటలు

ఉద్యోగులు, సిబ్బందితో పుట్టెడు చాకిరీ చేయించుకునే సంస్థలు క్రమంగా పనిగంటల్ని పెంచేస్తున్నాయి. గతంలో 'వర్క్ ఫ్రం హెూం' అంటే సంబరపడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇప్పుడు ఆఫీసులకు వెళ్లి పనిచేయడాన్నే ఇష్టపడుతున్నారు. "ఆఫీస్‌కు వెళ్తే నిర్ణీత పనిగంటలు ఉంటాయి. వర్క్ ఫ్రం హెూంలో దాదాపు 14 నుంచి 16 గంటలు పనిచేయాల్సి వస్తున్నదని హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగి ఆందోళన వ్యక్తం చేశారు. అంత పని చేసినా, జీతాలు ఎప్పుడొస్తాయో చెప్పలేని స్థితి ఉందని చెప్పుకొచ్చారు. 'ఇచ్చే జీతం టైంకి వస్తే చాలనుకుంటున్నాం. జీతం పెంపును ఆశించడం అత్యాశ అనే అనిపిస్తుంది' అని మరో ప్రయివేటు సంస్థ ఉద్యోగి అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొన్ని సంస్థలైతే జీతాల పెంపు అనే డిమాండ్‌ను నిషిద్ధ పదంగా భావిస్తున్నాయి. "నాకు జీతం చివరిగా ఏడాదిన్నర క్రితం పెరిగింది. ఈ ఏడాది జీతం పెరుగుదలను ఆశించే పరిస్థితులు కనిపించట్లేదు. పనిఒత్తిడి పెరిగింది. గతంలో కచ్చితమైన తేదీతో వచ్చే జీతాలు, ఇప్పుడు ఎప్పుడు వస్తాయో చెప్పలేక పోతున్నాం. ఉద్యోగం మానేసే పరిస్థితీ లేదు. మరో కంపెనీకి వెళ్లినా అక్కడా ఇదే పరిస్థితి' అంటూ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఒత్తిళ్లతో గర్భాశయ నొప్పి, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలతో బాధపడుతున్నానని నోయిడాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న క్రితికా శర్మ (30) చెప్పుకొచ్చారు. ఢిల్లీలో కమ్యూనికేషన్స్‌లో పని చేసే సుస్మితా పక్రసి(34) మెరుగైన జీతం కోసం జర్నలిజాన్ని వదిలిపెట్టారు. " పే స్లిప్ మీదే నేను ఎక్కువ సంపాదిస్తున్నాను. అద్దె, కిరాణా సామాగ్రి, ఈఎంఐలు, ఆరోగ్య సంరక్షణ వంటి ఖర్చులతో పోలిస్తే, ఐదేండ్ల క్రితం నా ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడు దానికంటే తిరోగమనంలో ఉన్నాను" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

### లాభాల్లో సంస్థలు

ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఇస్తున్న భారతీయ కంపెనీలు లాభాలు భారీగా గడిస్తున్నాయి. కంపెనీలోకల టాప్ పొజీషన్‌లో ఉండే వారికే పెద్ద ఎత్తున జీతాలు, ప్యాకేజీలు అందుతున్నాయి. కిందిస్థాయి ఉద్యోగులకు మాత్రం తక్కువ వేతనాలే. అయాన్ అనే సంస్థ 1400 కంపెనీలపై ఒక సర్వే నిర్వహించింది. ఆయా కంపెనీల్లో ఉద్యోగుల స్థితిగతులు, పెరిగిన సంస్థల లాభాలను అధ్యయనం చేసింది. దానిలో ఇలాంటి అనేక విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి.

### నిజ వేతనాల్లో 130వ స్థానం

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదిక ప్రకారం భారతదేశంలో నిజమైన వేతన వృద్ధి 130వ స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లోని ప్రయివేటు ఉద్యోగుల వేతనాలను పరిశీలించిన తర్వాత ఐఎల్ఓ ఈ నివేదికను వెల్లడించింది. జీతాల పెంపుదల విషయంలో 47 శాతం మంది అసంతృప్తితో ఉన్నారనీ, 25 శాతం మంది తటస్థంగా ఉంటే, 59 శాతం మంది జీతాల్లో తక్కువ పెరు గుదలను చూశామని చెప్పారు. ఎంట్రీ లెవల్ (0-3 ఏండ్ల అనుభవం) ఉద్యోగులు 31 శాతం మంది తాము తక్కువ వేతనాలు పొందుతున్నామని చెప్పారు. మధ్య స్థాయి (7-10 ఏండ్ల అనుభవం) ఉద్యోగుల్లో 18 శాతం మంది అసంతృప్తి వెలిబుచ్చారు. జీతాల పెంపు లేనందున కనీసం కేంద్ర ప్రభుత్వం విధించే ఆదాయపు పన్నుల్లో మినహాయి ంపులు ఇచ్చినా, తమకు ఎంతో కొంత ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుందని పలువురు ఉద్యోగులు చెప్తున్నారు. పెరిగిన ఖర్చులతో పోల్చినప్పుడు పన్ను మినహాయింపు రూ.7 లక్షలను మించి ఉండాలని మిన్ఈఎంఐ సహవ్యవ స్థాపకులు, ఆర్థిక సలహాదారు సిద్ధార్థ్ జైన్ అన్నారు.

### మోడీ ప్రచారం ఉత్తిదే

%భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందనీ, జీడీపీలో మెరుగైన వృద్ధిని సాధిస్తున్నామని మోడీ సర్కారు చేసుకుంటున్న ప్రచారంలోని డొల్లతనం ఆయా ఉద్యోగుల మాటల్లో వ్యక్తమవుతుంది. ప్రజలకు పొదుపు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఆ స్థానాన్ని పర్సనల్ లోన్‌లు, క్రెడిట్‌కార్డులు ఆక్రమించి, మధ్యతరగతి ఉద్యోగి భవిష్యత్‌ను ముందుస్తుగానే అప్పుల ఊబిలోకి లాగేస్తున్నాయి. 2024లో గృహ పొదుపు జీడీపీలో 18.1 శాతానికి పడిపోయింది. స్థూల దేశీయ పొదుపులు జీడీపీలో 30.7 శాతానికి తగ్గాయి.

# కల్తీకల్లు ఘటనలో ఐదుగురు మృతి

కల్లు కాంపౌండ్‌లను సీజ్ చేశారు. కల్లు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేస్తున్నారు. కూకట్‌పల్లిలోని ఉషా ముళ్లపూడి రోడ్డులోని కల్లు కాంపౌండ్, కేపీహెచ్‌బీలోని హైదర్‌నగర్, ఎల్లమ్మబండ ప్రాంతంలోని కల్లు కాంపౌండ్‌లో ఆదివారం సాయంత్రం కొంతమంది కల్లు తాగారు. వారిలో కొంతమంది మరుసటి రోజు ఉదయం నుంచి తీవ్రమైన వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. దాంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన బాధితులను కూకట్‌పల్లిలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ప్రాథమిక చికిత్స అనంతరం నిమ్స్‌కు తరలించారు.

### పోలీసుల అదుపులో నిర్వాహకులు

కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్‌గౌడ్, బి.శ్రీనివాస్‌గౌడ్, టి.శ్రీనివాస్‌గౌడ్, టి.కుమార్‌గౌడ్, లీగల రమేష్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకున్నారు. కాగా, కూకట్‌పల్లి కల్లు కంపౌండ్‌లో నాలుగు రోజుల కిందట స్వరూప అనే మహిళ కల్లు తాగి అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి 8వ తేదీన మతి చెందింది. అయితే ఈ విషయం తెలుసుకున్న కల్లు కాంపౌండ్ ఓనర్ గుట్టు చప్పుడు కాకుండా అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్లాన్ చేశాడు. స్వరూప మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం ఆమె కుటుంబసభ్యులకు అప్పగించారు. కల్తీ కల్లు తాగే మరణించినట్టు కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం రావడంతో స్పాట్‌కి చేరుకున్న పోలీసులు స్వరూప అంత్యక్రియలను మధ్యలోనే ఆపేశారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. స్వరూప కొడుకు నుంచి ఫిర్యాదు తీసుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు విచారణ చేపట్టారు.

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిని వదలం : మంత్రి జూపల్లి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాలానగర్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు తాగి పలువురు అస్వస్థతకు గురికావడం అత్యంత బాధాకరమని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బుధవారం మంత్రి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఘటన జరిగిన వెంటనే ఎక్సైజ్, పోలీసు అధికారులు స్పందించి హుటాహుటిన వారిని హాస్పిటల్స్‌కు తరలించారని తెలిపారు. సకాలంలో వైద్యం అందడంతో బాధితులందరూ కోలుకుంటున్నారనీ, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. బాధితులందరూ ఒకే రకమైన లక్షణాలతో బాధపడుతున్నారనీ, ప్రాథమికంగా ఇది కల్తీ కల్లు వల్లే జరిగిందని భావిస్తున్నామన్నారు. ఈ ఘటనపై ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే.. బాధ్యులెంతటి వారైనా వదలబోమని స్పష్టం చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని తెలిపారు. కల్లు డిపోలను కూడా సీజ్ చేశారనీ, కల్లు శాంపి ల్స్‌ను సేకరించి ఎక్సైజ్ కెమికల్ ల్యాబోరేటరీకి.. చికిత్స పొందుతున్న వారి శ్యాంపిల్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిం చారనీ, నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు కల్లు డిపోల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుం టామని చెప్పారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి కల్లు డిపోలపై నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకో వాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మంత్రి వెంట ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ గంగాధర్, డ్యూటీ డాక్టర్లు ఉన్నారు.

### రూ.కోటి పరిహారమివ్వాలి : ఈటల రాజేందర్

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి పరిహారం ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను బుధవారం ఎంపీ పరామర్శించి మాట్లాడారు. కల్తీ కల్లు ఘటనలో మంగళవారం ఇద్దరు, బుధవారం ఒకరు మొత్తం ముగ్గురు చనిపోయినట్టు సమాచారం ఉందనీ, ప్రభుత్వం మాత్రం నిజాలు దాచాలని చూస్తోందని అన్నారు. కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు..? ఎంత మంది తాగారు..? అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలని తెలిపారు.

# ప్రజల హక్కులను తాకట్టు పెట్టం

ప్రజెంటేషన్‌లో కృష్ణా జలాల లభ్యత, వినియోగం, ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న జల వివాదాలు, పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల పురోగతి, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పరిణామాలు, మేడిగడ్డ వద్ద తలెత్తిన సమస్యలు వంటి అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమగ్రంగా వివరించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలో మేడిగడ్డ ప్రాజెక్టు వల్ల ఏర్పడే ప్రమాదకర పరిస్థితులను కూడా ప్రస్తావించారు.

### ప్రజల హక్కులను కాపాడుతాం

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఎవ్వరికీ తాకట్టు పెట్టం. ఎంతటి వారొచ్చినా నిటారుగా నిలబడి పోరాడుతాం. ప్రజలు ఒక విశ్వాసం, నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారు. ఈ హక్కుల విషయంలో దేవుడే ఎదురుగా వచ్చినా ఎదురించి ప్రజలకు అండగా నిలబడుతాం," అని ధీమా వ్యక్తం చేశారు.

కేంద్రానికి, సంబంధిత సంస్థలకు తెలంగాణ హక్కులపై వాదనలు వినిపిస్తూనే, అవసరమైతే న్యాయస్థానాల్లోనూ పోరాడతామన్నారు. నీటి వాటాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని వివరించారు. హైదరాబాద్ నగరానికి ఉమ్మడి కోటా కింద నీటి వాటా కూడా కోరినట్లయితే పరిస్థితి భిన్నంగా ఉండేదని, రాష్ట్ర విభజన తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్లే అన్యాయం జరిగిందని గుర్తుచేశారు.

### శాసనసభలో సమగ్ర చర్చ అవసరం

కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలపై శాసనసభలో అర్థవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై పాలసీ డాక్యుమెంట్‌ను సభ ముందు అందజేస్తామని చెప్పారు. వరద జలాలను వినియోగిస్తామన్న ఆంధ్రప్రదేశ్ వాదనను తోసిపుచ్చుతూ, ముందుగా నికర జలాల్లో వాటా నిర్ణయించి, తర్వాత వరద జలాల కేటాయింపు జరగాలని సీఎం పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అసంపూర్తిగా ఉన్న కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ఎలా అన్యాయానికి గురైందో ఆయన వివరించారు. గోదావరి నది ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రాంతం, అంచనాలు, పేరు మారుస్తూ చేపట్టిన నిర్ణయాలతో ఆయకట్ట ప్రభావితమై నష్టం జరిగిందని గుర్తు చేశారు.

### ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తాం

ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం 54 లక్షల ఎకరాలకు నీరిస్తే, ఎకరాకు 93 వేల రూపాయలు ఖర్చయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం 15 లక్షల ఎకరాలకు నీరు ఇస్తే, ఎకరాకు 11.47 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ఇలా ప్రతి విషయంలోనూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ప్రతి విషయాన్ని ప్రజలకు వాస్తవంగా వివరించడం ప్రభుత్వ ధర్మం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. నీటి వాటాలకు సంబంధించిన అంశాలపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఈ సమగ్ర నివేదిక అందించినందుకు ముఖ్యమంత్రి అభినందించారు.

# గుజరాత్‌లో కూలిన వంతెన

**అక్షర విజేత,వదోదరా:**

గుజరాత్‌లోని వదోదరలో బుధవారం తెల్లవారుజామున వంతెన కూలిన ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. మరో ఆరుగురిని కాపాడారు. ఈ విషయాన్ని గుజరాత్ హెూంమంత్రి సంఘ్వీ వెల్లడించారు. పద్రా వద్ద మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన కూలటంతో నాలుగు వాహనాలు నదిలో పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సహా వివిధ శాఖల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వదోదర-ఆనంద్ పట్టణాలను కలిపే గంభీర వంతెన కూలటంతో ఆ రెండు పట్టణాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుజరాత్ నుంచి సౌరాష్ట్రకు వెళ్లే వాహనాలకు ఈ వంతెన ప్రధాన మార్గంగా ఉంది. సరైన మరమ్మతులు లేకపోవడం వల్లే వంతెన కూలినట్టు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

### సహాయక చర్యలు

బుధవారం తెల్లవారుజామున వంతెన కూలిన సమాచారాన్ని స్థానికులు అగ్నిమాపక దళం, రెస్క్యూ బందానికి అందించారు. అగ్నిమాపక శాఖ, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. ముగ్గురిని నది నుంచి సజీవంగా బయటకు తీశారు. ఇప్పటి వరకు ఆరు మృత దేహాలను గుర్తించగా, మరికొందరు నదీ గర్భంలో చిక్కుకుపోయినట్టు అనుమానిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో అనేక వాహనాలు వంతెన మీదుగా వెళుతున్నాయని స్థానికులు చెప్పారు. వదోదర, ఆనంద్ జిల్లాల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

# అడవుల్లో మళ్లీ పెద్దపులి గాండ్రింపులు



### కుంట వద్ద పెద్దపులి అడుగులు..

పెద్దపులి అడుగులు కుంట వద్ద వరకు గుర్తించామని అటవీశాఖ అధికారులు (%ఖీశీతీవర్ ణవజూఖతీఎవత్ శీటటఱఎఆఖుశ్రీం%) తెలిపారు. తిర్యాణి, కాసిపేట మండలాల శివారులో పెద్దపులి సంచరిస్తుంది. వెంకటాపూర్, లక్ష్మీపూర్, ఎగ్గండి, పెద్దగూడ, సోనాపూర్ అటవీ శివారు గ్రామాల్లోని అటవీ ప్రాంతంలో పెద్ద పులి మకాం వేసినట్లు అధికారులు గుర్తించారు. శివారు గ్రామాల రైతులు పంట పొలాల్లోకి వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని, పశువుల కాపరులు అడవిలోకి వెళ్లకుండా, బయట మేపుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఎవరికైనను పెద్దపులి సమాచారం తెలిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమీప గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, బాధిత రైతుకు నష్టపరిహారం కోసం ఉన్నత అధికారులకు వివరాలు పంపించినట్లు తెలిపారు.

### పెద్దపులి, చిరుత పులుల హల్‌చల్..

కాసిపేట మండలంలో అటవీ ప్రాంతంలో పెద్ద పులి, చిరుత పులులు హల్‌చల్ చేస్తున్నాయి. గతంలో పెద్దపులి ఏకంగా 20 రోజులపాటు కాసిపేట మండలంలోనే గ్రామాల సమీపంలోనే తిరుగుతూ హంగామా చేసింది. కంటి మీద కునుకు లేకుండా చేసింది. అడవి పందులపై దాడులు చేసింది. ఎవరికీ ఎటువంటి హానీ చేయకుండా వెళ్లిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ పెద్ద పులి తిర్యాణి, కాసిపేట మధ్య అటవీ ప్రాంతాల్లో గ్రామాల శివారు ప్రాంతాల్లో తిరుగుతుండడం, లేగ దూడపై దాడి చేసి చంపడంతో మళ్లీ ఆందోళన పరిస్థితులు మళ్లీ నెలకొన్నాయి. దీంతో పాటు ఇటీవల దేవాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో చిరుత పులుల సంచారం విపరీతంగా పెరిగాయి. మద్దిమాడ,గట్రామ్పల్లి గ్రామాల్లో ఆవుల మందపై దాడులు చేశాయి. నిత్యం చిరుత పులుల సంచారం కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పెద్దపులి రావడం లేగ దూడ ను చంపడంతో కాసిపేట మండలంలో ప్రజలు భయందోళన చెందుతున్నారు.

# ఎర్రవల్లి ఫాంహౌస్‌లో చర్చలకు సిద్ధం

జరగాలని సీఎం స్పష్టం చేశారు."అసెంబ్లీకి రండి, చర్చిద్దాం. లేదా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కే రండి, అక్కడే మాక్ అసెంబ్లీ పెట్టి చర్చిద్దాం. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌కు రావడానికి నేను కూడా సిద్ధమే" అంటూ ఆయన బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు.రాష్ట్ర ప్రజల సమస్యలపై చట్టసభలే సరైన వేదికని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. చర్చకు తాము ఎప్పుడు సిద్ధమేనని, బీఆర్ఎస్ నాయకులు మాటలకే పరిమితం కాకుండా చట్టసభల్లో సమస్యలను చర్చించాలని ఆయన సూచించారు.కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం (జులై 8) ఉదయం 11 గంటలకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌కు వచ్చి, రైతుల సమస్యలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సవాల్ విసిరి, హాజరుకాకపోవడం ద్వారా "జవాబుదారీతనం నుండి తప్పించుకుంటున్నారు" అని, "తన సొంత సవాల్ నుండే వెనకడుగు వేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆరోపించారు. సీఎంకు సాగునీటి ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని, తెలంగాణ నీటిని ఆంధ్రప్రదేశ్‌కు మళ్లిస్తున్నారని కూడా ఆయన ధ్వజమెత్తారు.ఈ క్రమంలో, బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అంటూ చేసిన సవాళ్లపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. చర్చకు తాము సిద్ధమే అని స్పష్టం చేశారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాక్ అసెంబ్లీ నిర్వహిద్దామని, తాను కూడా అక్కడికి రావడానికి సిద్ధమేనని ప్రకటించారు.

## విద్యుత్ ఉద్యోగుల వర్క్ బై కార్డ్




అక్షర విజేత మెదక్

దేశవ్యాప్తంగా విద్యుత్తు రంగంలో ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు విప్లాత్మకంగా వర్క్ బైక్ కార్డు చేపట్టారు 27 లక్షల విద్యుత్ ఉద్యోగులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు . ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన రెండు విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరణించాలని ప్రభుత్వ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జూలై 9 న దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు సంఘాల పిలుపు మేరకు నిరసన కొనసాగాయి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సహ వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ ఉద్యోగుల తమ విధులకు హాజరై పరిమిత పనిని మాత్రమే చేసి కార్యాలయంలో వర్క్ బై కార్డ్ నిర్వహించారు ఈ సందర్భంగా మెదక్ తెలంగాణ జె ఏ సి నాయకులు సూద ప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేటీకరణను ప్రభుత్వాలు ప్రవేశపెట్టె వ్యక్తం చేస్తున్నాయని ప్రజలకు అధిక చార్జీలమోత ఉద్యోగులకు భద్రత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నిరసనలో ఉద్యోగ సంఘాలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భద్రాచలం ఈవోపై దాడిని ఖండించిన విశ్వబ్రాహ్మణ సంఘం



అక్షర విజేత ఖమ్మం:-

భద్రాచలం రామయ్య టెంపుల్ ఈవో లాలకోట రమాదేవి పై జరిగిన దాడి ఏ హేయమైన చర్యని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంగళం శ్రీనివాసరావు, ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరోజు వసంత్ బాబు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఖమ్మం నగర కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాచలం రామయ్య టెంపుల్ లో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ చెందినటువంటి ఈవో లాలకోట రమాదేవి భద్రాద్రి రామయ్య భూములను కబ్జాలు జరిగితే పరిశీలించడానికి వెళ్లిన ఆమెపై ఆంధ్రప్రదేశ్ బోర్డర్ లో ఉన్నటువంటి వ్యక్తులు కబ్జాదారులు దాడి చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ దాడిని ఖండిస్తూ మరొకసారి ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరైతే దాడి చేశారో వారిపై చట్టరీత్యాకఠినంగా శిక్షించాలని దేవదాయ శాఖ మంత్రినీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంగం ముఖ్య నాయకులు విశ్వనాధుల పాపాచారి, అద్దంకి నాగేశ్వరరావు, దేశరాజు వెంకటేశ్వర్లు, నందిగామ వీర బ్రహ్మాచారి, విజయగిరి సదనందచారి, వెగళం వెంకటేశ్వర్లు, నాగార్జున బ్రహ్మం, చింతూరు వైకుంఠచారి, మండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర విజేత, పరకాల/హన్మకొండ

బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్మండలం, నడి కూడా మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 4,030 మందికి 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు అందజేశామన్నారు. ఇందులో కళ్యాణలక్ష్మి ద్వారా 1950 మందికి 19 కోట్ల 52 లక్షల 26 వేల 200 రూపాయల ఆర్థిక సహాయం, సీఎంఆర్ఎఫ్ ద్వారా 1994 మందికి 6 కోట్ల 39 లక్షల 33 వేల రూపాయలు అందజేశామన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి అని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది అని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు



# సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేసిన ఆర్టీసీ కార్మికులందరికీ అభినందనలు



అక్షర విజేత ఖమ్మం:

దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ లో సమ్మెను జయప్రదం చేసిన ఆర్టీసీ ఉద్యోగ,కార్మిక సోదర సోదరీమణులందరికీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిట్టల సుధాకర్,పిల్లి రమేష్ లు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జరిగిన సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.కార్మిక ప్రగానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని,ప్రభుత్వ ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీలను పరిరక్షించాలని,కార్మిక హక్కులను కాపాడాలని ఎలక్ట్రికల్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీలే నిర్వహించుకునే విధంగా విధానాలు రూపొందించాలని పెంచిన పని భారాలను తగ్గించాలని కార్మికులు నినదించారు.

### ఆర్టీసీ ఉద్యోగి ఆర్ శ్రీనివాసరావు మృతికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంతాపం

ఆర్టీసీ మధిర డిపోలో ఏడీసీ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.శ్రీనివాసరావు(54) బుధవారం ఉదయం ఖమ్మం నుండి మధిర కు రైల్లో ప్రయాణిస్తూ మార్గమధ్యలో చింతకానిలో తీవ్రమైన గుండెపోటుతో తుది శ్వాస విడవటం దిగ్భ్రాంతికరం.ఆర్ శ్రీనివాసరావు అకాల మరణం పట్ల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.శ్రీనివాసరావు ఖమ్మం పెద్దతండలోని టెంపుల్ సిటీలో ఉంటున్నారు.గత సంవత్సరం మున్నేరు వరదల సమయంలో దివంగత ఆర్ఎస్ రావు స్వగృహం కూడా వరద నీటిలో మునిగింది. దివంగత శ్రీనివాసరావుకు భార్య, కుమారుడు ఉన్నారు.కుమారుడు అమెరికా నుండి రావాల్సి ఉన్నందున అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.మంచి మనిషిగా,ఉద్యోగిగా అందరి అభిమానాన్ని పొందిన శ్రీనివాసరావు మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి రీజనల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు, పిట్టల సుధాకర్, కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిళ్ల రోశయ్య లు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి




అక్షర విజేత, పరకాల:

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు.

గురువారం పరకాల పట్టణంలోని దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మికులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు.కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26,000 చెల్లించాలనీ,కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి,అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలనీ,ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఎన్నో సంవత్సరాల క్రితం పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించే కోసం కుట్ర చేస్తుందని లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తుందని, వాటిని వెంటనే రద్దు చేయాలని లేకుంటే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, కార్మిక సంఘాల నాయకులు ఐ ఎన్ టి యు సి మున్సిపాలిటీ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఐలయ్య, ఉపాధ్యక్షులు మంద మహేష్ కార్యదర్శి పసుల సారయ్య, గుర్రం సరోజన, హమాలి సంఘం అధ్యక్షులు ఆదాం, బొచ్చు సంపత్, రమేష్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘ నాయకులు పోతిరెడ్డి సమ్మక్క, మేకల రాధ, జి. లింగా స్వామి, రాజయ్య

డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ లు పాల్గొన్నారు.

### సార్వత్రిక సమ్మెకు మద్దతుగా పరకాలలో కార్మికుల ర్యాలీ



## కార్మిక,రైతు, కూలీ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమించాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి**
**సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు,తెలంగాణ రైతు సంఘం ఏఐకెఎస్**

అక్షర విజేత వీపనగండ్ల:



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో బస్టాండ్ నుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించి పాత బ్యాంకు ముందు చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం, స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ పరిపాలనలో కార్మికుల పోరాట ఫలితంగా కొన్ని చట్టాలు తీసుకురావడం జరిగింది. అప్పుడు తెచ్చిన లేబర్ కోడులను నాలుగు లేబర్ కోడలుగా మారుస్తూ కార్మికుల హక్కులను కాల రాయడం జరుగుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడలను రద్దు చేయాలని, అంగన్వాడి,ఆశ వర్కర్లు,హాస్పిటల్ సిబ్బంది,గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రోడ్డు ప్రవేటు ట్రాన్స్పోర్ట్ చట్టాన్ని రద్దు చేయాలని, ట్రాన్స్పోర్ట్ కార్మికుల సంక్షేమం పై దృష్టి పెట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు అందక ఆందోళన గురవుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఫలితాలు అందడం లేదన్నారు. కార్మిక హక్కులకై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా గిట్టుబాటు ధరలు కలిపించాలన్నారు. ఉపాధి హామీలు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా, సిఐటియు మండల నాయకులు బాలకృష్ణ చారి, ఆశన్న, ప్రజా సంఘాల నాయకులు సిహెచ్.వెంకటయ్య, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ, నవీన్, రాముడు ,రామన్ గౌడ్, సుగుణ బాయ్, సుజాత, రాధా, రాణి, దర్గయ్య, శ్రీను, ఆటో కుర్మయ్య, పెద్దబాబు, దయాకర్, గంగన్న, నరసింహ, కమల తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ప్రసాద్ కు ఘన నివాళి..



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :




సిరిసిల్ల నియోజకవర్గ టీవీ 9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, టెంజు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో బుధవారం ఘనంగా నివాళు లర్పించారు. మృతుడు గర్దాస్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం టియుడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెంజు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ మాట్లాడుతూ గర్దాస్ ప్రసాద్ మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న ప్రసాద్ కుటుంబ సభ్యులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి డబుల్ బెడ్ రూమ్ ను మంజూరు చేయాలని వారు కోరారు. మీడియా అకాడమీ నుండి మృతుని కుటుంబ సభ్యులకు సహాయ సహకారం అందేలా యూనియన్ ప్రతినిధులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సామల గట్టు, మహమ్మద్ అజీమ్, సీనియర్ పాత్రికేయులు రాపల్లి సంతోష్, సుకుమార్, పర్కల ప్రవీణ్, ప్రసాద్ రెడ్డి, కలీం, రియాజ్, గంగాధర్, తంగల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్, మోరా శ్రీకాంత్, రెడ్డి, రాజశేఖర్, గదగోని సాగర్, మధు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసం కార్పొరేట్ల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**
**వికారాబాద్ జిల్లా తాండూర్**
**సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ప్రదర్శన**







అక్షర విజేత, తాండూర్:

ప్రాథమిక హక్కుల రక్షణ కై జరిగే లిదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో బుధ వారం సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ప్రదర్శన జరిగింది.

సమ్మెలో భాగంగా

తాండూర్ లో సీఐటీయు ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలో దొడ్డి కొమరయ్య పార్క్ నుండి శాంత్ మాల్ చౌరస్తా, భద్రప్పచౌక్, గాంధీ చౌక్, ఇందిరా చౌక్, బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కై ఈ రోజు జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో బుధ వారం నిర్వహించిన సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్పొరేట్ల కోసం పెట్టుబడిదారుల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కార్మిక వర్గానికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని, 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ, చివరికి కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. యాజమాన్యాలతో బేరసారాలు ఆడే అనే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహిత చట్టం ద్వారా నాన్ బేయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లో కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారాని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేయలేని పరిస్థితులను కల్పించి నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య, సిఐటియు తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, అంబరప్ప, నర్సిములు, షబ్బీర్ ,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బాలమణి భేబి రామంజమ్మ రాజేశ్వరి, విజయలక్ష్మి, జయంతి, సంధ్యారాణి, సరస్వతి, సుధారాణి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏఎన్ఎంలు భారతి మల్లమ్మ ,ఈసీ ఏఎన్ఎం సుమలత, శాంత, ఆశ వర్కర్స్ అరుణ ,రాములమ్మ, మంగమ్మ గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు శ్రీనివాస్, చందు, శామప్ప ,బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మనిషికి నీటిని అందించే చెట్లు, ఆక్సిజన్ లభించేందుకు కావలసిన మూలాలు అడవులే అని చెప్పారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న నేపథ్యంలో పచ్చదనం పెంచితే వర్షాలు సమయానికి కురుస్తాయని, భూమి వేడి తగ్గుతుందని తెలిపారు. మొక్కల నాటకాన్ని సమర్థవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తుందన్నారు. జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో అటవీశాఖ కృషి చేస్తోందని తెలిపారు. వేప, గుల్‌మొహర్, సీతాఫలం, అల్లనేరేడు, చింత, కానుగ వంటి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలతో పాటు, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ వంటి ఉద్యాన పంటల మొక్కలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువుల కట్టలు, రైతుల పొలాలు, అవెన్యూ లైన్లలో మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించామని, ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు పంపిణీ చేయనున్నామని వివరించారు. అడవుల్లో పండ్ల మొక్కలు నాటితే కోతులు, ఇతర అడవి జంతువులు ఊర్లకు రాకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏం.సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి భోగ నికిత, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సుధాకర్ రావు, ఆర్డీఓ రవి ప్రసాద్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ఇందల్వాయి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చిన్న బాలరాజు, గంగాధర్, మాజీ ఐసిడిఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్

**రెండు బైక్ లు స్వాధీనం**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ లోని రెండు ప్రాంతాలలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న ఆధ్వర్యంలో బుధవారం మోపాల్ మండలం ఎల్లమ్మ కుంట, నగరంలోని అర్సపల్లి ప్రాంతాలలో దాడులు నిర్వహిం చారు. ఈ దాడిలో ఎల్లమ్మ కుంట ప్రాంతంలో షేక్ నాజీయా బేగం, కే.మాదవ్ వద్ద 1.135 కిలో గ్రాములు ఎండు గంజాయి, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. అర్సపల్లికి చెందిన షేక్ పర్వాజ్ అనే వ్యక్తి వద్ద 300 గ్రాముల ఎండు గంజాయి, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. యువతకు మత్తు పదార్థాలకు అలవాటు చేసే విధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న తెలిపారు. తొలిసారి గంజాయి కేసులో మహిళను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎస్ఐలు నర్సింహ చారీ, రాం కుమార్‌లు, హెడ్ కానిస్టేబుళ్లు రాజన్న, సిహెచ్ నారాయణ రెడ్డి, కానిస్టేబుళ్లు బోజన్న, శివసాయి, విష్ణు, అవినాష్, మంజుల ఉన్నారు.



# చరిత్రత్మకమైన కట్టడాలను కాపాడుకోవాలి

**ఇంచార్జ్ కలెక్టర్ విజయిందిర బోయి.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి పట్టణంలోని చారిత్రాత్మకమైన కృష్ణ దేవరావు భవనానికి మరమ్మతులు చేయించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అన్నారు.బుధవారం పట్టణంలోని కృష్ణ దేవరావు భవనం) కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాన్ని పరిశీలించిన కలెక్టర్ చాలా అద్భుతంగా ఉందని, నిర్మాణంలో వాడిన కట్టెలు, టైల్స్, రాజ భవన నిర్మాణాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు.ఇంత మంచి చారిత్రాత్మక కట్టడాన్ని భవిష్యతు తరాల కొరకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవనం మొత్తం శుభ్రం చేయకుండా నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదని, మొత్తం భవనం శుభ్రం చేయించాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.రాజావారి భవనం ప్రాశస్త్యంతో పాటు పాలిటెక్నిక్ కళాశాల లైబ్రరీ, తరగతి గదులు, మెట్ల బావిని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, భవన ట్రస్ట్ మేనేజర్, గంధం నాగరాజు కలెక్టర్ ను చూపించి వివరించారు. 1885లో నిర్మించిన ఈ భవనాన్ని రాజా రామేశ్వర రావు 1959లో అప్పటి భారత ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి ప్రారంభోత్సవం చేశారని కలెక్టర్ కు వివరించారు.

# ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత ,మహాదేవపూర్:

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి నినాదాలు చెయ్యడం జరిగింది, నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భారతదేశంలో జాతీయ భావజాలం కలిగిన అతి పెద్ద విద్యార్థిసంఘంగా ఏబీవీపి 1948లో స్థాపించబడింది. అధికారికంగా దీనిని 1949, జూలై 9న నమోదు చేశారు,ప్రపంచములో అతి పెద్ద విద్యార్థి సంస్థగ ఎబివిపి అవతరించింది,అదే విధంగా దేశ భక్తి విజ్ఞానం సేవా భావం కలిగి ఉన్న సంస్థ ఏబీవీపీ అవతరించింది,నేటికి కోట్లాది మంది విద్యార్థులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దిన శక్తి వంతమైన విద్యార్థి శక్తిగా ఏబీవీపీ అవతరించింది .ప్రతి సమస్యను తనదిగా భావించి పరిష్కారానికి పోరాడే సంస్థే ఎబివిపి, అదే విధంగా తెలంగాణ ఉద్యమములో కూడా ఎబివిపి కీలకమైన పాత్ర పోషించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి కృషి చేసిన ఎబివిపి అని అన్నారు. ఈ కార్యక్రములో విద్యార్థులు ప్రస్తుత కార్యకర్తలు పూర్వ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీల సమస్యలను పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డికి**
**వినతి పత్రం అందజేసిన ఆర్పీలు**
**ఆర్పీల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నేపర్తి రాణి**



అక్షర విజేతసూర్యాపేట ప్రతినిధి

ఆర్పీల యూనియన్ సూర్యపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బుధవారం కమిషనర్ ను కలిసి ఆర్పిల సమస్యలను పరిష్కరించాలని ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి ఆర్పీల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన ఆర్పిలకు తెలియజేశారు. అదేవిధంగా ఆర్పీలు మాట్లాడుతూ శ్రీనిధి నుండి పావలా వడ్డీ రూపాయలతో ఆర్పి లకు 6000 రూపాయలు జీతాలు ఇస్తున్నారని ఈ 6 వేల రూపాయలతో కుటుంబం గడపడం చాలా భారంగా ఉందని ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి 21 వేల రూపాయలు పే స్కేలు అందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కమిషనర్ హనుమంత రెడ్డిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల కార్యదర్శి కోలమంగా, మంత్రాల పద్మ, భవాని, శ్రీవిద్య వాణి నూకల విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఎల్ ఐ సి వంటి ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎల్లమ్మ గుట్టలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి రాజేష్ శ్రావణ్ మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థలో నూతన ఉద్యోగాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని.. ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 2012-2013 బ్యాచ్లకు పెన్షన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ రంగంలో నూతన ఉద్యోగాలు కల్పించకుండా ఔట్సోర్సింగ్ విధానాన్ని తీసుకువచ్చి ఉద్యోగుల నడ్డి విరిచారని విమర్శించారు. ఇన్సూరెన్స్ రంగంలో జిఎస్టిని పూర్తిగా రద్దు చేయాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నపించిన నేటికీ ఆ కోరికను నెరవేర్చకుండా ప్రజలపై పన్ను భారాన్ని మోపుతున్న ఈ పాలకులను గద్దెనింపాలంటే డిమాండ్ చేశారు. బోధన్ బ్రాంచ్ ఐ సి ఈ యూ ఉపాధ్యక్షులు సక్కి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని దీనికి కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలే కారణమని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగాన్ని పూర్తిగా దివాలా తీయించి ఉద్యోగ, కార్మికులను రోడ్డుపైకి తీసుకొచ్చే కుట్రలు చేస్తున్నారని కేంద్రంపై ధ్వజమెత్తారు. ఇంకా ఈ కార్యక్రమంలోఐసీయూ. బ్రాంచ్ అధ్యక్షులు , సామ్రాట్, సెక్రటరీ సురేష్, రిటైర్డ్ నాయకులు దారం పోతన్న, సభ్యులు పి శివశంకర్, సత్యనారా యణ, దేవచారి శశి కుమార్ తాత్కాలిక కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

-వెంకటాపురం మండలం. మారుమూల ప్రాంతమైన బోధపురం, ఆలుబాక గామం పంచాయతీ పరిధిలో ఈ వేడుకలు



అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ని బోదాపురం గ్రామం లో నీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) 54వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు . అనంతరం. సీనియర్ నాయకులు కారం, వీర్రాజు మాట్లాడుతూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో ఆలు బాకా, బోదాపురం, ముత్తారం, మొర్రవానిగూడెం, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టి ఆర్టీసీ ఉద్యోగుల ఫ్లెక్సీని చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు బోసుపల్లి ప్రతాప్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో గేటు ప్రక్కన ఉన్న హోర్డింగ్ కి ఎస్సీ, ఎస్టి ఆర్టీసీ ఉద్యోగుల అసోసియేషన్ కి సంబంధించిన ఫ్లెక్సీ ని గుర్తుతెలియని వ్యక్తులు చింపి వేయడం జరిగింది. కావున అట్టి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సిఐని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ ఫిర్యాదు ఇవ్వడానికి బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులుబోసుపల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ స్థానిక మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు ముత్యాల మహేందర్, రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర స్వామి, బీజేవైఎం నాయకులు కంబాలపల్లి శశిధర్, అదేవిధంగా ఇబ్రహీంపట్నం డిపోకు సంబంధించిన ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడి తండ్రి అంతక్రియల్లో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఐలినేని కోటేశ్వరరావు తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో మరణించగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం అంతఃక్రియలలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ జడ్పీటీసీ కొండపలకల రాంమోహన్ రావు,పలు గ్రామాలమాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కార్మికుల జోలికి వస్తే ఖబడ్దార్ సీఐటీయూ

అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోడీ అని కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. బుధవారం దేవరకొండలో అఖిలభారత సార్వత్రిక సమ్మె పిలుపుమేరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు. 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు.



# వెనుకబడిన వేములవాడ అభివృద్ధికి కృషి..

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...
- నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన ప్రభుత్వ విప్.

అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

వెనుకబడిన వేములవాడ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 19, 20, 21, 22, వార్డుల్లో 54 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు మరియు సీసీ కల్వర్టుల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గుడి చెరువులో, మూల వాగులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రెండు సార్లు రాజన్న దేవస్థాన ఛైర్మన్ గా పని చేసి, రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఏటా వంద కోట్లు ఇస్తామని రాజన్న భక్తలను మోసం చేసిందని, ప్రతి శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా రంగు రంగుల బ్రోచర్లతో రాజన్న భక్తులను మోసం చేసిందని తెలిపారు. గతంలో తండ్రి కొడుకులు ఎమ్మెల్యే పదివిని తమ హోదకు వారి పరపతి పెంచుకోవడం కోసం వాడుకున్నారే తప్ప ప్రజా సేవ చేయడం కోసం కాదన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో ఎవరు ఎలాంటి సలహాలు సూచనలు ఇచ్చిన తీసుకొని ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేస్తాం కానీ, అభివృద్ధి విషయంలో కాదన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల అరోగ్య శ్రీ, పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు.



**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..**

పట్టణంలోని సుభాష్ నగర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన మీ మద్దతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందజేయాలని పిలుపునిచ్చారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ...**
**అదనంగా సిఎస్సి సెంటర్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయాలి**
**జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సంతృప్త పద్దతిలో పౌరులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి 10 వేల జనాభాకు ఒక సి.ఎస్.సి సెంటర్ ఏర్పాటు చేయాలని, 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలని అన్నారు. జిల్లాలో 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభాకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలలో ప్రత్యేక అవగాహన క్యాంపులను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్రోల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, ఈ.డి.ఎం. శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ చేయూత

సైన్స్ ఏఈ జగతికి మూలం-సైన్స్ లేక సాగదు కాలం
లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 1,20,000 విలువైన సైన్స్,మ్యాథ్స్ పరికరాల పంపిణీ




అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ లోని మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన ఆర్ అండ్ ఆర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 1,20,000 విలువైన సైన్స్ మరియు మ్యాథ్స్ పరికరాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గందని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని భవిష్యత్తులో విద్యార్థులంతా సహాయం తీసుకునే స్థాయి నుంచి సహాయం చేసే స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ పూర్వ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ శ్రీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తన కూతురు ఉషా(సాఫ్ట్వేర్, అమెరికా) సహకారంతో ప్రతి సంవత్సరం కోటి 20 లక్షల ఆర్థిక సహాయాన్ని బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు సమాజ అభివృద్ధికై సేవలందిస్తున్నా మని తెలిపారు. లయన్స్ క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ద్వారా లయన్స్ క్లబ్ వారు దాదాపు లక్ష ఇరవై వేల రూపాయల సైన్స్ మరియు మ్యాథ్స్ పరికాలను అందిస్తున్నామని ఈ పరికరాలను సద్వినియోగపరుచుకుం టారని ఆశిస్తున్నామని మున్ముందు పాఠశాల అభివృద్ధికి కావలసిన అన్ని రకాల అవసరాలను తీర్చడానికి లయన్స్ క్లబ్ ముందుంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా సైన్సు పైన ఆధారపడి ఉందని కాబట్టి సైన్స్ ను ఆధారం చేసుకుని తమ భవిష్యత్తుతోపాటు దేశ భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గజ్వేల్ విషెడోమ్ ప్రెసిడెంట్ టీ.బాలు,చరణ్, ఆర్ సి సంజయ్ గుప్తా,జెడ్ సి లయన్ మల్లేశం గౌడ్, రాంఫణిధర్ కిష్టయ్య, కుమారస్వామి, శ్రీనివాస్ గౌడ్, విజయభాస్కర్,పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్స్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కొరకు ఎంతవరకైనా పోరాడుతాం

అక్షర విజేత గరిడేపల్లి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోకుంటే,వారి హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు అన్నీ సంఘ టితమై,ఎంత వరకు అయినా తెగించి పోరాటం చేస్తామని,వెనక్కి తగ్గే సమస్య లేదని ఏఐటీ యూసీ జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ లు అన్నారు.దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడీలు, ఆశాలు,గ్రామపంచాయతీ వర్కర్లు వీరితో ప్రభుత్వానికి సంబందించిన అన్ని రకాల పనులు చేయించుకుంటూ, కనీస వేతనం కూడా చెల్లించకుండా,శ్రమ దోపిడీ చేస్తున్నారని,ఏ సర్వే వచ్చినా, ప్రభుత్వానికి సంబంధించి ఏ అవసరం వచ్చినా,వీరిని ఉపయోగించుకుంటూ జీతాలు ఇవ్వటంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ వారు తమ ప్రాణా లకు తెగించి పది అంతస్తులు వరకు భవనాలను నిర్మిస్తూ వారు కనీసం ఇల్లు లేకుండా జీవిస్తున్నారని వారందరికీ కూడా ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు,తిరగమళ్ళ కిరణ్, కట్టా అశోక్,సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం,దోసపాటి సుధాకర్,యానాల సోమయ్య, అంబటి బొక్షం,నందిపాటి మట్టయ్య,యానాల సుశీల, మండవ సైదులు,బోల్లేపల్లి శ్రీను ఏఐటియూసీ మండల అధ్య క్షులు బెజ్జం రమేష్, ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కీసర నాగయ్య, యాడవెల్లి వెంకన్న, షేక్ మస్తాన్,పంగ గోవిందు, నబి ఐఎఫ్టి యు నాయకులు కామళ్ళ శ్రీను, ఎస్ కే మీరా, నర్సింహారావు, పిట్టా గణేష్, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు ఆశా వర్కర్స్ భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్లు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా... విద్యాలయాలు, లో లెవెల్ బ్రిడ్జిల పరిశీలన...**





**అక్షర విజేత, బోయినిపల్లి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

వేములవాడ – బోయినిపల్లి దారిలో స్తంభపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బోయినిపల్లి మండలంలోని స్తంభపల్లి గ్రామ శివారులో అసంపూర్తిగా నిలిచిన బ్రిడ్జి పనులను బుధవారం వారు కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని కాంట్రాక్టర్ కు సూచించారు. పనులు వేగవంతం చేసి, నిరంతరం పర్యవేక్షించాలని పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డిని ఆదేశించారు.

**తరగతి గదులు నిర్మించాలి..**

బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. పదవ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కిచెన్, స్టోర్ రూమ్, మధ్యాహ్న భోజనం తయారీ తీరును పరిశీలించారు. విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని సూచించారు. భవనం మొదటి అంతస్తులో రూ. 8 లక్షలతో రెండు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయితీ రాజ్ ఈఈ ని ఆదేశించారు.

**ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు..**

ఎబోయినిపల్లి – కొదురుపాక దారిలో ఉన్న రెండు లో లెవల్ కల్వర్టులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీఓను ఆదేశించారు. అంతకుముందు బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. చదువుతున్న విద్యార్థుల సంఖ్య, వివరాలపై ఆరా తీశారు. విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ లో చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ. పీ.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, తహశీల్దార్ నారాయణ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మహిళ మిస్సింగ్ కేసు నమోదు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



బైరోజు నరసయ్య చిన్నకూతురు బైరోజు రమ్య లావణ్య (27) అనునామే 8వ తేదీ సోమవారం అందాదా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బయట సైకిల్ తొక్కుకుంటాను అని వెళ్ళిందనీ, చుట్టుపక్కల మరియు బంధువుల ఇంట్లో ఎంత వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో బైరోజు రమ్య తండ్రి అయిన బైరోజు నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

చందుర్తి మండలం మూడపెల్లి గ్రామానికి చెందిన బైరోజు నరసయ్య కమ్మరి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. జూలై 7వ తేదీన జీవనోపాధికి మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలోని బాసోజు రాజేశం ఇంటికి వచ్చాడు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రానికి చెందిన జడ గణేష్, దయ్యాల రాజ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించనా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జడ గణేష్ కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.మండలకేంద్రానికి చెందిన పన్నాటి సత్తయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన విరబత్తిని కమలమ్మ ను,పాముకాటుకు గురైన ముత్యంపేట గ్రామానికి చెందిన కందరి రమణ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,దారం ఆదిరెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, మేక లక్ష్మణ్,కంచర్ల లక్ష్మణ చారి,సొంత ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్,ఎండి ఇమామ్,జాఫర్,వీర బత్తిని ప్రతాప్, వంశీ,కటకం వినయ్,బాబు,దూడం రామాంజనేయులు, బట్టు విజయ్,మల్లేశం,కొక్కుల నాగభూషణం,గంగారెడ్డి, నాగులపేట సంజీవ్, రామగిరి మురళి,వెలుమ లక్ష్మారెడ్డి,మర్రి లక్ష్మణ్,కనకట్ల జలంధర్,కిషన్ రెడ్డి,అల్లూరి రాజిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కో-లివింగ్ సెంటర్ పేరుతో అక్రమ దందా

**సంపాదన ధ్యేయంగా యువత తప్పుదారి పట్టిస్తున్న కో లివింగ్ సెంటర్స్.**
**అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం.**
**ఆదిభట్ల బిజెపి నాయకులు డిమాండ్.**






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

భారతదేశ సనాతన ధర్మాన్ని హిందూ సంప్రదాయానికి మంట కల్పించే విధంగా పశ్చాత దేశాల్లో నడుస్తున్న కో లివింగ్ సెంటర్స్ పేరుతో అక్రమ సంపాదన చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో డబ్బు సంపాదన ప్రధాన లక్ష్యంగా యువతను టార్గెట్ చేస్తూ కో–లివింగ్ పేరుతో హాస్టల్స్ పేరుతో అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నరు. ఈ విషయం తెలుసుకున్న ఆదిభట్ల బిజెపి మున్సిపల్ నాయకులు అక్కడికి చేరుకొని మీడియా ద్వారా మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత సంస్కృతి, సాంప్రదాయాలు సనాతన ధర్మాలను అనుసరిస్తూ వచ్చాయని అలాంటి సనాతన ధర్మాలను భ్రష్టు పట్టించే విధంగా ఇలాంటి కో–లివింగ్ హాస్టల్ పేరుతో చేసే వ్యాపారాలని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కోరే శివకుమార్, బీజేవైఎం మున్సిపల్ ప్రెసిడెంట్ రాజు మాట్లాడుతూ పాశ్చాత్త దేశాల్లో అనుసరించే కో- లీవింగ్ పద్ధతిని నేడు గ్రామ స్థాయి వరకు తీసుకొచ్చి ఆదిభట్ల గ్రామంలో నిర్వహించడం బాధాకరంగా ఉందని, ఇక్కడ ఉండే టిసిఎస్ కంపెనీ, ఫాక్స్ ఖాన్ కంపెనీ, లాంటి అభివృద్ధి జరుగుతుంటే మాకు సంతోషంగా ఉంది కానీ, ఇలాంటి కో–లివింగ్ సెంటర్స్ తో జరిపే దుష్ట చర్యలను మేము ఆదిభట్ల నివాసులుగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కో–లివింగ్ పేరుతో ఒక్క రూమ్ ఇద్దరు షేర్ చేసుకుంటే 8,000/- రూపాయలు, ముగ్గురు షేర్ చేసుకుంటే 6,500/- రూపాయలు, నలుగురు షేర్ చేసుకుంటే 5,500/- రూపాయలు ఒకరికి చొప్పున వసూలు చేస్తున్నారు. ఆదిభట్ల ప్రాంతంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా టిసిఎస్ కంపెనీ, ఫాక్స్ కాన్ లాంటి కంపెనీ యువతను కాలేజీ విద్యార్థులను టార్గెట్ చేస్తూ వయసుతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు దాటి మేజర్ అయి ఉంటే ఆధార్ కార్డు, జాబ్ చేసే సంస్థ కార్డు పెట్టుకొని సహజీవనం గడపడానికి కో–లివింగ్ సెంటర్స్ పేరుతో వ్యాపారం నడుపుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఇలాంటి సెంటర్లపై వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు.

## అఖిలపక్షం,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె

**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అశ్వరావుపేట లో సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎంఎల్ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో. సార్వత్రిక సమ్మె మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలు ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ ఎంప్లాయిమెంట్ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల. ఉద్యోగ భద్రతకు ముప్పు ఈ కోడ్ ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన లేబర్ కోళ్ల ప్రకారం యాజమాన్యాలు. సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీస్ ద్వారా తెలియ చేయాల్సిన అవసరం ఉంది.పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలయితే 300 మంది లోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే ఏదేచిగా కార్మికుల్ని తొలగించవచ్చునని పేర్కొన్నారు..ఆ నాలుగు లేబర్ కోడ్లు కార్మిక జీవనాన్ని అస్తవ్యస్తం చేసేలా ఉన్నాయి.వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కావున వామపక్షాలు. కార్మిక సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేలా కృషి చేయాలి.అన్ని కార్మిక సంఘాల వారు మరియు వామపక్ష పార్టీల వారు. అధిక సంఖ్యలో ఈ సార్వత్రిక సభలో పాల్గొన్నారు.అన్ని కార్మిక సంఘాలవారు ఏకమై మన హక్కులను సాధించుకోవాలని. వామపక్ష నేతలు కార్మిక సంఘాల నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు..పాత ఎండిఓ ఆఫీస్ నుండి మొదలుకొని సంత మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సిఐటియు నాయకులు.పిట్టల అర్జున్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వామ పక్షాల నాయకులు సయ్యద్ సలీం,పుల్లయ్య, గోకినపల్లి ప్రభాకర్,గన్నిన రామకృష్ణ, చిరంజీవి,నూకవరపు విజయ్ కాంత్,కార్మిక సంఘాల నేతలు పిట్టల అర్జున్,పటాన్ జలాల్,సయ్యద్ జాకీర్, దోమల అనిల్,ముత్తు,రాయల నయోమి,తదితరులు పాల్గొన్నారు.



## ఫిట్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజక వర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



**అక్షర విజేత గజ్వేల్:**

ఫిట్నెస్ గ్రూప్ అసోసియేషన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆద్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ స్థాయి హై స్కూల్ విద్యార్థుల బాలుర వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల అనగా జులై 12, 13 తేదీలలో రెండవ శనివారం మరియు ఆదివారం గజ్వేల్ లోని తెలంగాణ క్రీడా ప్రాంగణం, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించబడును. ఈ టోర్నమెంట్ కు ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేదు.కావున గజ్వేల్ నియోజక వర్గంలోని అన్నీ ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని ఫిట్నెస్ గ్రూప్ ప్రెసిడెంట్ బాసాడి మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ కు గాను ప్రథమ బహుమతి 2,000/- (రెండు వేల రూపాయలు), ద్వితీయ బహుమతి 1,500/- (ఒక వెయ్యి అయిదు వందల రూపాయలు), తృతీయ బహుమతి 1,000/- (ఒక వెయ్యి రూపాయలు) గా నిర్ణయించడమైనది అని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్

9948108101, 7093 061 901, 9652 072193 అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఫిట్నెస్ గ్రూప్ అసోసియేషన్ సెక్రెటరీ రాజు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ రామ్ చంద్రం , కన్నా యాదవ్,రఘుపతి, ఉపేందర్, దుర్గా, గిరి, బాలకిషన్, సాయి, రాజు చిన్న, శ్రీనివాస్, మహేష్, గణేష్,,రెడ్డమైన కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రోగికి ఉచితంగా అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స

**10 గంటల పాటు శ్రమించిన ఆసుపత్రి వైద్యులు**

**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్ వి ఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో బుధవారం నిష్టాతులైన వైద్య బృందం నిర్వహించిన అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతమైంది.మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, పోగులపల్లి గ్రామానికి చెందిన బోనగిరి యాకయ్య(52) దీర్ఘకాలంగా చిన్నప్రేగు,కిడ్నీలు, రెండు కాళ్లకు గుండె నుండి వచ్చే రక్త నాళాలు బిగుసుకొని రక్తప్రసరణ నిలిచిపోయింది.ఈ క్రమంలో రోగి యాకయ్య వివిధ ప్రాంతాలలోని ప్రముఖ ఆసుపత్రులు వైద్యులను సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోగా చివరకు ఆర్ వి ఎం ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించాడు.దీంతో వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించగా ఆసుపత్రి యాజమాన్యం అధునాతన వైద్యాన్ని అందించింది.ఈ క్రమంలో ఆసుపత్రి వైద్యులు10 గంటల పాటు శ్రమించి అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయ వంతంగా పూర్తి చేశారు.ఈ శస్త్ర చికిత్సలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ డాక్టర్ భరధ్వాజ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ విజయ్ మోహన్,డాక్టర్ కిషార్ ల బృందం పాల్గొనగా,వారి కృషితో రోగి యాకయ్య ప్రాణాపాయ%శీ% నుండి బయటపడ్డాడు. ముఖ్యంగా రోగి యాకయ్య కుటుంబం పేదరికం అనుభవిస్తుండడంతో నయా పైసా తీసుకోకుండా ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.అనుభవజ్ఞులైన పలువురు వైద్య నిపుణులు ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్నట్లు ఆర్వియం ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ,సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో రోగికి ఎలాంటి ఖర్చు లేకుండా నయా పైసా తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు స్పష్టం చేశారు.



## ప్రభుత్వ భూములు మాయమైపోతున్నాయని హనుమంత్ అన్న




**అక్షర విజేత కామారెడ్డి ప్రతినిధి**

ఉప్పల్ స్టేడియం దగ్గర ప్రభుత్వ భూమిని కాపాడి స్పోర్ట్స్ కు కేటాయించాలని మాజీ పిసిసి అధ్యక్షులు,మాజీ రాజ్యసభ సభ్యులు,హనుమంతన్న చేస్తున్నా ధర్నాలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అడ్వైజర్, సామాజిక వేత్త, సంఘ సేవకులు తొలుపునూరి క్రిస్టోఫర్ గౌడ్ గారు,ఎర్ర శ్రీహరి గౌడ్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,దొంగ్లీ శ్రీనివాస్ మున్నూరుకాపు యువత రాష్ట్ర కార్యదర్శి,కొండపల్లి రజిత పటేల్ తెలంగాణ బీసీ మహిళా రాష్ట్ర కార్యదర్శి,గిరగాని బిక్షపతి గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు పేదల రిజర్వేషన్ పోరాట సమితి,ఎర్రం సంజీవ్ మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి, మరియు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల విగ్రహాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు కే మహేష్ కుమార్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆలయాలకు, మహనీయుల విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని దాడులకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షుడు కే మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ధరూర్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షుడు కే మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ జన సమూహం ఉండే ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ఎడమ చేతిని గుర్తు తెలియని దుండగులు విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాలపై ఇలాంటి దాడులు జరుగుతుంటే అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఈ ప్రభుత్వ హయాంలో రక్షణ లేకుండా పోతుందని ఆయన మండిపడ్డారు. వెంటనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. భవిష్యత్తులో ఎక్కడ కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## పీఎంజియువసేన ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ పి, శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు.!

**ముఖ్య అతిథులుగా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా.!!**




**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట గ్రామపంచాయతీ తాజ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి .అందులో భాగంగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పత్రాల శ్రీనివాస్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ ముదిరాజ్, మరియు గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు, మరియు మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



## బెదిరించి డబ్బులు ఎత్తుకెళ్లిన నేరస్తుల రిమాండ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నిజామాబాద్ నగరంలో గత నెలలో రాత్రి వేళ కొందరు నేరస్తులు షేక్ ఫారుక్ అనే ఆటోను అడ్డుకొని నకల్ పంచ్ తో అతనిపై కొట్టి కత్తులు చూపించి బెదిరించి అతని వద్ద నుండి 400 రూపాయలు దొంగలించారని టౌన్ ఎస్ హెచ్ ఓ తెలిపారు ఈ సంఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నాందేడ్ జిల్లా కు చెందిన మహమ్మద్ షేక్ వాసిం నిజామాబాద్ లోని హాజం కాలనీకి చెందిన ముద్దసిర్ స్థానిక సతీష్ నగర్ కు చెందిన షేక్ సుల్తాన్ అనే వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసి బుధవారం కోర్టులో రిమాండ్ చేసినట్లు ఒకటి టౌన్ ఎస్ హెచ్ ఓ తెలిపారు. ఈ నేరస్తులు బర్సాత్ అమీర్ అనే రౌడీ గ్యాంగ్ సభ్యులని ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# గురువు లేకపోతే అంతా చీకటే..!





**అక్షర విజేత ,శివంపేట.**

గురువులేనివాడు అంధుడితో సమానం అనే నానుడి ఉంది.. వ్యక్తికి తొలి గురువు అమ్మే, కానీ గురువు మాత్రం రెండో తల్లి. మనిషి రెండు సార్లు జన్మిస్తాడని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. తల్లిదండ్రుల కలయికతో తొలిసారి... విశ్వసనీయమైన గురువును అంగీకరించడం ద్వారా రెండోసారి జన్మిస్తాడు. గాయత్రి మాత సహకారంతో వేద విజ్ఞానం, వ్యక్తిత్వం అలవరుచుకోవడంలో గురువు తండ్రి పాత్రను పోషిస్తాడు. జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయి. గురువే లేకపోతే అజ్ఞానం అనే చీకటిలోనే మనిషి కూరుకుపోతాడు. ఆచార్యుడు ప్రమాదం నుంచి మనల్ని కాపాడే వ్యక్తి కూడా.

ఉపనిషత్తులలో కఠోపనిషత్తుకు విశిష్ట స్థానం ఉన్నది. ఇది హృదయోపాసన ద్వారా ముక్తిని సాధించే విద్యను ప్రవచించింది. దీనిలో మృత్యువే గురువు. ఇది మృత్యుంజయ విద్యను ఉపదేశించింది. శంకరాచార్యులు భాష్యం రాసిన పది ఉపనిషత్తులతో ఇది కూడా ఒకటి. వ్యక్తి తనకు తోచిన విధంగా ప్రయాణం చేసి దానికి సంబంధించిన అనుభవం పొందుతాడు. మార్గంలో సూచనలు లేకపోతే ప్రయాణం దారి తప్పే అవకాశాలు ఎక్కువ. జ్ఞాన బోధ వల్ల జీవితానికి మార్గనిర్దేశం కలుగుతుంది. అది గురువు వల్లే సాధ్యం. అస్పష్టమైన ఆలోచనలుండే వ్యక్తి పొగమంచులాంటి వాడు. పొగమంచులో ప్రయాణం, అంధుడి ప్రయాణం లాంటిది. గురువు సమాచారం అందించి, మద్దతు ఇచ్చి సహాయం చేస్తాడు. గురువులు, పరమ గురువులు లేరని కొందరు వాదిస్తారు. తన గురించి తెలుసుకోవాలనే తపించువారికి గురువు దర్శనమిస్తాడు. ప్రతి సద్గురువు ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటాడు. తన చుట్టూ చేరిన శిష్యులకు వారి నిజ స్వరూపాన్ని గుర్తుచేసి, అమరులని, వెలుగు స్వరూపులని ఎవరికి వారు అనుభవం ద్వారా తెలుసుకొనేటట్టు మార్గదర్శకత్వం చేస్తాడు. గురువు తన సాన్నిధ్యం శిష్యుడిలో మార్పునకు శ్రీకారం చుడుతుంది. అది అయస్కాంతం వద్ద ఇనుప ముక్కలో కలిగిన మార్పు లాంటిది.మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్య పరంపర ఆరంభమైంది. యోగశాస్త్రం ప్రకారం 'సమస్త జీవుల హృదయాలలో ఉన్న దైవమే గురువులందరికీ గురువు. సమస్త జ్ఞానానికి, పరిపూర్ణతకు అతడే బీజం'.గురువు అనే తత్త్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుంది. పూర్వ కాలంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్పగించేవాడు. ఇక్కడ గురువు చెప్పిన పనిని, ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలి. కాని నేటి తరంలో శిష్యులకు స్వతంత్రం ఎక్కువైంది. వేదకాలంలో గురువులను శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయినంత వరకూ శిష్యుడు గురువు సంరక్షణలో ఉండేవాడు. గురువులను గౌరవించి, ఆరాధించే నిజమైన శిష్యుడు విద్యలో పురోగమించేవాడు.లోకానికంతటికీ జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మ తిథి అయిన ఆషాఢ శుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. మామూలు రోజులలో కన్నా గురు పూర్ణిమ నాడు గురువు నుంచి వెలువడే ఆశీర్వచనాలు వేయి రెట్లు ఎక్కువగా లభిస్తాయి. అందుకే ఆ రోజు గురుపూజోత్సవంలో పాల్గొని గురువు కరుణా కటాక్షాలు పొందుతారని నమ్ముతారు.

# మానవాళికి ప్రాణ వాయువు చెట్లు

## మనుగడనిచ్చే చెట్లను విరివిగా పెంచాలి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని ఇకో పార్కులో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి.ఎఫ్.ఓ సత్యనారాయణతో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 18-19 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.లిబి

జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు.ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు.వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని ఆయన సూచించారు.

వృక్షో రక్షిత - రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని అన్నారు.వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు.ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తో పాటు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



**అక్షర విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రాధిక అరుణ్ కుమార్ దేశముక్ పశువులలో వివిధ రకాల వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి సకాలంలో దగ్గరలోని పశు వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యుడు సూచించిన విధంగా తగుమందులు వేయించాలి కోరారు పశువుల మందులను పంపిణీ చేశారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందిపాటి కోటయ్య శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకి రాములు కటకం వేణు నేలపట్ల వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రఘుపతి రెడ్డి ఎం ఎ గని పశు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాస్ రెడ్డి నరేష్ జయసుధ నవీన్ కుమార్ రవి వెంకటేశ్వర్లు నందిపాటి నరేష్ చిలకాపిచ్చయ్య లక్ష్మణ్ ప్రశాంత్ లక్ష్మమ్మ పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

**అక్షర విజేత, మోర్తాడ్ :**




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లా నాయకులు జి కిషన్, సత్తెమ్మ అన్నారు. టియుసిఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక రైకంగా వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు ఉరితాలుగా తయారవుతున్నటువంటి పరిస్థితి ఉందని, అదేవిధంగా కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్న స్థితిలో దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని వారు అన్నారు. ఇప్పటికీ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం వల్ల అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి కాదని చికాగో అమరవీరుల రక్తతర్పణ తోని సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేస్తూ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం చాలా దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల స్థితిగతులు ఆలోచించి ఇచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, మజీద్ ,చిన్నక్క గంగు, నాగమణి, రాజేశ్వర్, దుర్గయ్య, సువర్ణ, రవి, రాజు, గజానంద్, బాజన తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు





**అక్షరవిజేత,దేవరకొండ**

ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింద ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయి మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థ సంఘం ఏబీవీపీ అని, దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు తో ప్రారంభమైన విద్యార్థి సంఘం 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తున్న అన్నారు, ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఉన్నప్పుడు పనిచేస్తుందని అన్నారు, మరొకసారి విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గోపీచంద్, నగర జాయింట్ సెక్రెటరీ హేమ సుందర్, నరేష్, రాకేష్, సాయి, కావ్య, పాల్గొన్నారు.

# ఆషాడమాసం లో గోరింటాకు పండుగ



**అక్షర విజేత, గణపురం:**

శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో ఆషాడ శుక్ల త్రయోదశి.సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా మహిళలందరూ గోరింటాకును తీసుకువచ్చి ఆషాడ మాసంలో గోరింటాకును పెట్టుకోవడం ఒక సాంప్రదాయంగా భావించి మహిళలు అందరూ కలిసి రామాలయం ఆవరణంలో గోరింటాకు పండగను జరుపుకున్నారు.గోరింటాకు ఆషాడ మాసంలోనే ఎందుకు పెట్టుకుంటారంటే పూర్వము పార్వతీదేవి ఒకరోజు చేతులకి గోరింటాకు పెట్టుకుంటుండగా గోరింటాకు చెట్టు పార్వతి దేవిని ఈ విధముగా కోరింది. ప్రజలందరూ గోరింటాకు చెట్టును గుర్తించాలి అని కోరింది. అందుకు పార్వతీదేవి ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకోవటం వల్ల మహిళలకు సౌభాగ్యాన్ని, ఆరోగ్యాన్ని, సౌందర్యాన్ని పొందవచ్చు అని పార్వతి దేవి చెప్పింది.అందువల్ల మహిళలందరూ ఆషాడ మాసంలో గోరింటాకు పండగను ఒకసాంప్రదాయంగాభావించిజరుపుకుంటారు.గోరింటాకు పండగను ప్రతి సంవత్సరం రామాలయంలో వైభవంగా జరుపుకుంటామని మహిళలు తెలిపారు.గోరింటాకు పెట్టుకోవడం వల్ల గోరింటాకులో ఉన్నటువంటి ఔషధ గుణాలు శరీరానికి చలవ చేస్తాయని, ఒత్తిడిని తగ్గిస్తుందని, రక్త ప్రసరణను మెరుగు పరుస్తుందని అదేవిధంగా గోరింటాకు పెట్టుకోవడం అనే సాంప్రదాయాన్ని స్త్రీలు సౌభాగ్యంగా భావిస్తారు. వివాహమైన స్త్రీలకు వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. అందుకొరకు ప్రతి ఆషాడ మాసంలో గోరింటాకు పండగను ఎంతో సాంప్రదాయంగా మహిళలందరూ జరుపుకుంటారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న డిమాండ్






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఇబ్రహీంపట్నంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సాగరహదారిపై కార్మికులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. సమ్మెకు ప్రజాసంఘాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దుచేయాలన్నారు. 12 గంటల పని దినాలు పనిచేసే ఆలోచనను తక్షణమే విరమించుకోవాలి. కార్మిక హక్కులను కాలరాసే విధంగా బిజెపి ప్రభుత్వం పునుకుందన్నారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. అనేక పోరాటాల ఫలితంగా మే డేస్ఫూర్తితో 8 గంటల పని దినం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. పెట్టుబడిదారుల కోసం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికుల నుంచి శ్రమదోపిడి చేయడం కోసమే ఈ పని గంటలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు 29 కార్మిక చట్టాలను పోరాడి సాధించుకుంటే వాటిని కాలరాస్తూ మోడీ తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్ లు కార్మిక నడ్డి విరిసేందుకేనని విమర్శించారు. లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎలాంటి హక్కు ఉండయన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్, పిఎఫ్ తో పాటు కనీస సౌకర్యాలు కల్పించేది లేబర్ కోడ్ లలో లేవన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లు యాజమాన్యాలకు అనుకూలమైనదన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, 8 గంటల పని దినాన్ని కేంద్ర ప్రభుత్వం 12 గంటల అమలు చేయాలని ఆలోచన విరమించుకోవాలన్నారు. 10 గంటల పని దినాలను అమలుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ఇలాంటి చర్యలు పూనుకోవడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. 8గంటల పని దీనిని కొనసాగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎల్లేశ, బుగ్గరాములు, ప్రజాసంఘాల నాయకులు సామెల్, జంగయ్య, జగన్, విజయమ్మ, వెంకటేష్, ముసలయ్య, పురుషోత్తం, శంకర్, ఆనంద్, గణేష్, వీరేష్, నరసింహ, వంశీ, తరంగ్, కార్మికులు లక్ష్మయ్య, బేబీ, యాదయ్య, రాధా, జయమ్మ, చంద్రకళ, మన్నెమ్మ, దేవదాస్, సత్యనారాయణ, శ్రీకాంత్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొంతన్ పల్లిలోని గంగపుత్ర కాలనీలో నీటి సమస్యను తీర్చిన పిఎసిఎస్ చైర్మన్.!

**చింతల వెంకట్ రామ్ రెడ్డి.!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని కొంతన్ పల్లి లోని గంగపుత్ర కాలనీలో నీటి సమస్య ఉన్నదని గ్రామస్తులు మరియు గంగపుత్ర కాలనీ సభ్యులు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు తన సొంత నిధులతో 40,000 వేల సింగిల్ ఫేస్ మోటర్, మరియు కేబుల్ విరాళంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, పెంట ముత్యాలు, పెద్దపల్లి రాములు, పెంట సత్తి, జోగులు గౌడ్, పెద్దపల్లి అంజయ్య, రాయల్లీ సత్యనారాయణ, నాగేష్, మరియు కొంతన్ పల్లి గ్రామ పెద్దలు చింతల వెంకటరామిరెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో భారీ ర్యాలీ ప్రదర్శన






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా హైదరాబాద్ నగరంలోని సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు ఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సిఐటియు, టి.యు.సి.ఐ, ఐ.ఎఫ్.టి.యు, బి.ఆర్.టి.యు, టి.ఎన్.టి.యు.సి, ఏఐయు టి యు సి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సిఐటియు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులు యజమానుల కోసం నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికులను యజమానుల బానిసలు గా మార్చారన్నారు. కార్మిక వర్గం కన్నెర్ర చేసింది దేశవ్యాప్తంగా బుధవారం సమ్మె లో అనేకమంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని అన్నారు. గతంలో వ్యవసాయ రంగంలో రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిన మోడీకి రైతులు కరువు కాల్చి వాత పెడితే ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నాడని అన్నారు. అదే పద్ధతిలో నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని హితవు పలికారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం అప్పజెప్తున్నదన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని కోరారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోళ్ల మూలంగా నేడు అనేక రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలు పనిగంటలను పెంచుతూ జీవోలు విడుదల చేశారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం 10 గంటలకు పని దినాన్ని పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇవ్వడం దుర్మార్గం అన్నారు. మోడీ ప్రభుత్వం బేషరతుగా నాలుగు లేబర్ కోడలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక వర్గం విస్తృతంగా సమ్మెలో పాల్గొన్నారు మోడీ ప్రభుత్వం తప్పనిసరిగా నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహ, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు యాదవ్ రైతు సంఘాల నేతలు పశ్యపద్మ టీ సాగర్ లు ప్రసంగించారు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సంఘీభావం తెలుపుతూ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్డీ చంద్రశేఖర్, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కిషన్, యాదగిరి, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు కుమారస్వామి, ఎం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమాకేదారీశ్వర - ఏడుపాయల ఆలయాల్లో పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి



**అక్షరవిజేత,పాపన్నపేట**

ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకొని ప్రతి నిత్యం భగవంతున్ని పూజించాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గాభవానీ మాత,నాగసాన్ పల్లి లో గల శ్రీ ఉమాకేదారేశ్వర దేవాలయంలో ప్రతినెల జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారు మాట్లాడుతూ భగవంతుడు సేవే మాధవసేవ అన్నారు. ప్రతినిత్యం ప్రతి ఇంట్లో నిత్యం పూజలు చేయడం మనశ్శాంతి ఉంటుందని, ఆ భగవంతుడి కృప అందరిపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, రామ్ శర్మ, శంకర్ శర్మ,పార్శీ నర్సింలు గుప్తా, ఎర్రం రవీందర్ గుప్తా,యాబన్న, మహేందర్,జగదీష్,రమేష్,సాయిబాబా,రవికుమార్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు న్యాయం

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**
**ప్రజల మనిషి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**
**ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో**
**వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి**
**ధర్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు మంగలి రాజు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు మంగలి రాజు అన్నారు. బుధవారం ధర్మపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు మంగలి రాజు అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, వికారాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజల మనిషి అని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాడని అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కె దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఆశ చూపి ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేరని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి న్యాయం చేస్తున్నారని అన్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హయాములో భవిష్యత్తులో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న సిల్వర్ దేవన్న



**అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :**

ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలంలోని పూసాయి గ్రామానికి చెందిన సిల్వర్ దేవన్న మంగళవారం గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కాకతీయ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగంలో సోషల్ ఎకానమీ అండ్ హెల్త్ డెవలప్ మెంట్ ఆఫ్ ప్రైమెటివ్ ట్రైబ్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను విశిష్టమైన డాక్టరేట్ పట్టా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రస్తుతం ఆయన ఉట్నూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. ఇందుకుగాను ఇటు కుటుంబ బందు, మిత్రులు ,గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి




**అక్షర విజేత, మోర్తాడ్ :**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లా నాయకులు జి కిషన్, సత్తెమ్మ అన్నారు. టియుసిఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక రైకంగా వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు ఉరితాలుగా తయారవుతున్నటువంటి పరిస్థితి ఉందని, అదేవిధంగా కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్న స్థితిలో దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని వారు అన్నారు. ఇప్పటికీ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం వల్ల అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి కాదని చికాగో అమరవీరుల రక్తతర్పణ తోని సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేస్తూ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం చాలా దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల స్థితిగతులు ఆలోచించి ఇచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, మజీద్ ,చిన్నక్క గంగు, నాగమణి, రాజేశ్వర్, దుర్గయ్య, సువర్ణ, రవి, రాజు, గజానంద్, బాజన తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ అంకితభావంతో నిజాయితీగా విధులు నిర్వహించాలి

**శిక్షణ పొందిన ఎస్ఐ లకు పోస్టింగ్**
**జిల్లా ఎస్పీ మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్సైలు.**
**నూతనంగా బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలను అభినందించిన ఎస్పీ.**






**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

శాంతి భద్రతలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం రోజు వనపర్తి జిల్లా వరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్టేషన్ ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీ స్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.


నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శిక్షణ పొందిన ఎస్సైల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

కె, హిమబిందు –ఆత్మకూరు పోలీస్టేషన్ దివ్యారెడ్డి – పెబ్బేర్ పోలీస్టేషన్ జె. నరేష్ – ఖిలా ఘనపూర్ పోలీస్టేషన్ ఎన్, వేణుగోపాల్– వనపర్తి రూరల్ పోలీస్టేషన్ డి. శశిధర్– వనపర్తి టౌన్ పోలీస్టేషన్.కె, భాస్కర్– కొత్తకోట పోలీస్టేషన్ ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన బట్టి బాలయ్య కుటుంబానికి రూ.5 లక్షల నష్ట పరిహారం

**జోనల్ సీఈ బాలస్వామి**

**అక్షరవిజేత,పాపన్నపేట**



మండల కేంద్రమైన పాపన్నపేటలోని వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ కు గురై మరణించిన బట్టి బాలయ్య కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం మంజూరు చేస్తూ విద్యుత్ జోనల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ఉత్తర్వులుజారీచేశారు. ఈ సంవత్సరం మార్చి 23 న పొలం వద్ద బోర్ మోటార్ కు కరెంట్ షాక్ రావడంతో బట్టి బాలయ్య అక్కడికక్కడే మరణించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. స్వర్గీయ బట్టి బాలయ్య కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఇందులో రూ.50 వేల నగదు, రూ.4.50 లక్షలు ఫిక్స్ డిపాజిట్ రూపంలో అందజేయనున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ పేదల ఆరోగ్య భద్రతపై రాష్ట్ర ప్రభుత్వ కృషి

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సిఎంఆర్ఎఫ్ పథకం కింద లబ్దిపొందిన 52 మందికి చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఆరోగ్యంగా ఉన్న సమాజమే అభివృద్ధికి బాట వేస్తుంది. పేదవారికి వైద్యం భారం కాకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. అందుకే కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుబాటులోకి రావాలనే దృక్పథంతో సిఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసి పథకాలను వేగంగా అమలు చేస్తున్నాం" అని అన్నారు. అలాగే, ఆరోగ్య శ్రీ పథకం విజయవంతంగా అమలవుతోందని, ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణం కూడా వేగంగా కొనసాగుతోందని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ర్యకలాపాలను నమోదులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా సిబ్బందికి సూచనలు మార్గదర్శకాలను వివరించారు శ్రద్ధతో విధులను నిర్వహించాలని, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలని గ్రామాలలో నిఘా పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమ్గల్ సీఐ పొన్నం సత్యనారాయణ కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బోయినపల్లి లో ఉచిత నీలోఫర్ ఛాయి పంపిణీ

### బ్రాండింగ్‌కు వినూత్న చర్య

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**



హైదరాబాదులో ఛాయ్ ఫేమస్. ఇరానిచ్చాయి అంటే లొట్టలేసు కుంటూ తాగే వాళ్ళు ఎంతమంది ఉన్నారు. తాజాగా నీలోఫర్ కేఫ్ యాజమాన్యం తమ సేవలను విస్తరి స్తూ వస్తోంది. అందులో భాగంగా బోయినపల్లిలో టీ ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచన చేసినట్లు మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మీకాంత్ రెడ్డి వెల్లడించారు. అందులో భాగంగా స్థానిక రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా ఉన్న స్థలంలో నీలోఫర్ చాయను ఉచితంగా పంపిణీ చేశారు. నిలోఫర్ కేఫ్ లో చాయ్ తాగాలంటే సుమారు 60 రూపాయలు ఖర్చు చేయాలి, కానీ తమ వినియోగిస్తున్న చాపత్తని ప్రజలకు తీసుకువెళ్లాలని ఆలోచనతో ఇలా నీలోఫర్ కేఫ్ ఛాయని అందుబాటులోకి తీసుకువచ్చి చాపత్తని మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. 50 రోజుల్లో తమ కేఫ్ లను విస్తరించే ఆలోచనలో ఉన్నట్లుగా యాజమాన్యం వెల్లడించారు.

## ఒక్క ఇల్లు ఇచ్చిన రాజకీయ సన్యాసం తీసుకుంటాబీ మంత్రి వాకిటి శ్రీ హరి

**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్.**



గత పది ఏండ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఊట్కూర్ మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిన తను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి వాకిటి శ్రీ హరి అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమ నికి మంత్రి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అల్లుడు కూతురు వస్తె ఏడ పడుకుంటారు అని.. పేదవారికి ఇండ్లు ఇస్తానని ఆశ చూపి గత ప్రభుత్వం ఊట్కూర్ మండలం లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన తను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి వాకిటి శ్రీ హరి అన్నారు. ప్రతి పేదవాడి కళా సొంతింటి ఇల్లు అని తెలిపారు. మండల కేంద్రం కు చెందిన అశోక్ హార్ట్ ఎటాక్ తో మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీహరి వారి ఇంటికి వెళ్ళి పార్థివ దేహాని సందర్శించి చూసి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రొసీడింగ్స్ సమావేశంలో మండలం లో 297 మందితో పాటు అశోక్ కుటుంబానికి సైతం మంజూర్ చేస్తానని ఇపుడే ప్రొసీడింగ్స్ ఇస్తున్నట్లు వాకిటి శ్రీ హరి తెలిపారు...

**మంత్రి చమత్కారం**

ఫ్రీ బస్ లో వెళ్తున్న ఆడవాళ్ళు చాపట్లు కొట్టాలని మంత్రి కోరగా మగవాళ్ళు చాపట్లు కొట్టడంతో ఆడవాళ్ళకి మాత్రమే బస్సు ఫ్రీ మగవాళ్ళకి కాదు అంటూ చమత్కరించారు. దీంతో మంత్రి లో మంచి చమత్కారం ఉందని అక్కడున్న వారందరూ నవ్వారు. అతి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు,పెన్షన్ పెంపు ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు అంతకుముందు పెద్ద పొర్ల గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, హౌసింగ్ డీటి శంకర్,ఎంపిడిఓ ధనుజయ గౌడ్, తహసీల్దార్ చింత రవి, ఏవో గణేష్ రెడ్డి, సిఐ రామ్ లాల్, ఎస్ఐ రమేష్, భాగ్యలక్ష్మి,మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొనారు..

# కంటోన్మెంట్ అభివృద్ధికి 303 కోట్ల నిధులు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ కృతజ్ఞతలు

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రశంసించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చెల్లించాల్సిన 303 కోట్లు రూపాయలు బోర్డుకు వచ్చేలా చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారని స్పష్టం చేశారు.రాష్ట్ర సీఎం రేవంత్, మంత్రివర్గానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి క్రెడిట్‌పై బిజెపి రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానిది, సోకు కేంద్ర ప్రభుత్వానిదాని బిజెపి మంత్రులు, ఎంపీలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే గత నవంబరులోనే జీవో జారీ చేసి నిధుల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ముందుకు తీసుకెళ్లిందని స్పష్టం చేశారు. ఈ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమమయ్యిందని వెల్లడించారు. స్థానిక ఎంపీ ఎంత ఫండింగ్ తీసుకువచ్చారు, తాము నిజంగా కృషి చేస్తే, జవహర్ నగర్‌లో ఉన్న ఆర్మీ భూముల కింద కూడా కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని ఎంపీ ఈటల కు సవాల్ చేశారు.ఎంపీ ఈటెల రాజేందర్‌పై విరుచుకుపడిన ఎమ్మెల్యే శ్రీగణేష్, 13 నెలలుగా ఎంపీగా ఉన్నా కనీసం 13 రూపాయలు కూడా తెచ్చేందుకు విఫలమయ్యారని అన్నారు. అలాగే, కంటోన్మెంట్ బోర్డును



జిహెచ్ఎంసిలో విలీనం చేస్తారా లేదా ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఎన్నికలు నిర్వహిస్తారా అనే అంశంపై బీజేపీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల వల్ల ఉత్తర హైదరాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశగా మారుతోందని, ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. చివరిగా, తమ వెన్నంటి నిలిచిన కంటోన్మెంట్ ప్రజలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కంటోన్మెంట్ ముద్దు, గ్రేటర్ వద్దు

## బోర్డు మాజీ సభ్యుడు రామకృష్ణ



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినట్లు మాజీ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ వెల్లడించారు. అభివృద్ధి పనులు చేసేందుకు బిజెపి ఒక అడుగు ముందే ఉంటుందని ఈ నిధుల కేటాయింపుతో అర్థమైందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన నలుగురు నేతలు బోర్డు సీఈఓ సర్వతోనే కంటోన్మెంట్ అభివృద్ధికి ఈ నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో సీవరేజ్ సమస్యలకు పూర్తిస్థాయిలో చెప్పడెందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. రాబోయే 25 ఏళ్లకు కావలసిన అభివృద్ధిని ఇప్పుడే చేస్తామన్నారు.

కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికల నిర్వహించాల లేదంటే విలీనం చేయాలన్న అంశము ఇంకా తేలాల్సి ఉందని రామకృష్ణ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. లాభనష్టాలకు సంబంధించి పూర్తిస్థాయిలో తేలిన తర్వాత, కొత్త చట్టం ప్రకారం ముందుకు సాగే అవకాశాలు ఉన్నందున ఎన్నికలు నిర్వహణ ఆలస్యం అవుతుందన్నారు. మరోవైపు తొందర్లోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తన మనసులోని మాట బయటపెట్టారు. విలీనం చేసే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజల సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉందని, నాలుగు లక్షల జనానికి కంటోన్మెంట్ బోర్డ్ సేవలు సరిపోవడం లేదన్నారు. ఓపెన్ ల్యాండ్స్ కూడా అన్యాక్రాంతం అయ్యేందుకు అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అందుకోసమే కంటోన్మెంట్ ముద్దు జిహెచ్ఎంసి వద్దు అని తన వైఖరిని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో వైభవంగా శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి రథోత్సవం...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పెద్ద శంకరంపేట్. ఆషాడ మాస ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేట కేంద్రం లోని శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయ రథోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథాన్ని రంగు రంగుల పూలతో, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. రథంపై రుక్మిణి, విఠలేశ్వర విగ్రహాలను ఉంచి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. విఠలేశ్వర స్వామి ఆలయం నుండి రథోత్సవం ప్రారంభమై పలు పుర వీధుల గుండా ఊరేగింపుగా వెళుతూ భక్తులు భజన కీర్తనలతో భజన చేసుకుంటూ భక్తి గీతాలు పాడుతూ, రతాన్ని లాగుతూ రథోత్సవం నిర్వహించారు . రథోత్సవానికి భక్తులు, యువకులు మహిళలు రథంపై ఊరేగుతున్న శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారికి మంగళ హారతులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ,భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని.

అక్షర విజేత ఖమ్మం:



కాకతీయ యూనివర్సిటీ వరంగల్ 23వ స్నాతకోత్సవ సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి బంగారు పతకాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఎంఏ తెలుగు చదివిన భూక్య ప్రమీల అనే విద్యార్థికి తెలుగు విభాగంలో బంగారు పతకాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సమాజంలో మార్గదర్శకులుగా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముం దుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ చేకూరి రమేష్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు మరియు అధ్యాపకులు పేరెల్లి శ్రీను మరియు డాక్టర్ రామారావు గంజికుంట్ల పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో ఆశా కార్యకర్తల, పంచాయతీ కార్మికుల నిరసన



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పెద్ద శంకరంపేట్. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్ద శంకరంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు, తదితర కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంప్రదాయానికి గౌరవం..

**కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 256 దేవాలయాలకు బోనాల చెక్కుల పంపిణీ**

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ సంస్కృతి ప్రతీక అయిన బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆదాయం లేని దేవాలయాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 256 దేవాలయాలకు సుమారు ?72 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మారేడ్‌పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది, బోనాల పండుగను ప్రతీ ఒక్కరూ ఉత్సాహంగా జరుపుకునేలా చేయడమే మా లక్ష్యం, లష్కర్ బోనాలు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయి, ఈ సంప్రదాయాన్ని భావితరాలకు పునాది పరచాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు ఈ పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 150 డివిజన్ కార్పొరేటర్ కొంటాం దీపిక, దేవాదాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం




అక్షర విజేత, మోర్తాడ్ :

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఏపీవో ఎంపీవో మండల సిబ్బంది తో కమ్మర్ పల్లి ఎంపీడీవో రాజ్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా ఆవాస్ యోజన యాప్ లో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను సర్వే చేసేందుకు, అలాగే వన మహోత్సవం సందర్భంగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని, సీజనల్ వ్యాధులు అరికట్టుటకు మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా చేయాలని, గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుచుటకు దోమల నివారణకు ఫాగింగ్ దోమల మందు స్ప్రే చేయుటకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగు నీరు కలుషితం కాకుండా ఎక్కడైనా పైపులైన్లు లీకేజీ ఉన్నట్లయితే యుద్ధ ప్రాతిపదికన లీకేజీలను అరికట్టుటలని ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా ముగ్గులు పోసుకున్నవారు బేస్మెంట్ పూర్తి చేసేవిధంగా ముగ్గులు పోసుకొని వారిని ముగ్గురు పోసుకొనుటకు ప్రోత్స హించాలని, ఇందిరా సౌర జల గిరి వికాసం కింద గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేయులని పంచాయతీ కార్యదర్శులను ఫీల్డ్ అసిస్టెంట్లను ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఏపీఓ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం

**బీజేపీ బాధ్యత వహించాలి: జక్కుల మహేశ్వర్ రెడ్డి**



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం నత్తనడక నడుస్తోందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. గడిచిన 8 ఏళ్లుగా బీజేపీ కారణంగా ఈ ప్రాజెక్టు జాప్యం చెందిందని ఆరోపించారు. ఈ అభివృద్ధి కార్యక్రమానికి పునాదులు వేశింది అప్పటి సీఎం కే. చంద్రశేఖర్ రావు మరియు మంత్రి కేటీఆర్ అని గుర్తు చేశారు. ఎస్.ఆర్.డి.పి ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించారని తెలిపారు.303 కోట్ల రూపాయల నిధులు కేటాయించడాన్ని బీజేపీ, కాంగ్రెస్ నేతలు తమ విజయంగా చెప్పుకోవడం సిగ్గుచేటని, ఈ నిధులు పూర్తిగా కేసీఆర్, కేటీఆర్ డీపీఆర్‌ల వల్లే వచ్చినవని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం 40 కోట్ల సహకారం ఇవ్వకపోవడమే ప్రధాన కారణమని చెప్పారు. ఇప్పుడు నిధులు రాగానే సంబరాలు చేసుకోవడం సరైంది కాదని, దానిని ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాలన్నారు. సీఈఓ మధుకర్ నాయక్ కృషితోనే నిధులు కంటోన్మెంట్ బోర్డుకు వచ్చాయని వెల్లడించారు. అలాగే బీ3 ల్యాండ్స్ ప్రాంతాల్లో వందేళ్లుగా నివాసముంటున్న పేదల కోసం పోరాటం చేస్తామని, అవసరమైతే కోర్టు దాకా వెళ్తామని హెచ్చరించారు. 200 ఫీట్ రోడ్ నిర్మాణం వల్ల ప్రజల్లో భయం నెలకొంది అని తెలిపారు. ప్రభుత్వ భూముల్ని, డబ్బుల్ని కంటోన్మెంట్ అభివృద్ధికి వినియోగించాలన్నారు. ఎంపీలు, బోర్డు సభ్యులు కంటోన్మెంట్ కు రావలసిన చార్జీల విషయంలో పోరాటం చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే 100 కోట్లు తీసుకొచ్చారంటే, దాని ఖచ్చితమైన వివరాలు తెలియజేయాలన్నారు. ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని బీజేపీ తొలగించిందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నా, బీజేపీ నేతలు స్పందించకపోవడం ఆందోళనకరమన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు అనిత ప్రభాకర్, నళిని, పాండు, లోకనాథ్, శ్యామ్, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన ఆర్మూర్ ఏసిపి

అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మరపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆర్మూర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జె వెంకటేశ్వర రెడ్డి బుధవారం తనిఖీ చేశారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న రికార్డులను కేసు డైరీలు నిత్య కార్యకలాపాలను నమోదులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా సిబ్బందికి సూచనలు మార్గదర్శకాలను వివరించారు శ్రద్ధతో విధులను నిర్వహించాలని, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించాలని గ్రామాలలో నిఘా పెంచి నేరాల నివారణకు కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భీమ్గల్ సీఐ పొన్నం సత్యనారాయణ కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com